

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 284 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 25-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు







### - విద్యాసంస్థల్లో మత్తు ఆనవాళ్లు ఉండొద్దు.. డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత
### - ఔటర్ ప్రమాదాలపై నిరంతర నిఘా.. డ్రగ్స్, ట్రాఫిక్‌పై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్):** విద్యాలయాల్లో మత్తుమందుల ఆనవాళ్లు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. డ్రగ్స్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించడానికి అవసరమైన చట్టాన్ని రూపొందించడానికి అధ్యయనం చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత, డ్రగ్స్ అంశాలపై శుక్రవారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఆవరణలో మత్తుమందులు ప్రవేశిస్తే యాజమాన్యాన్ని నేరుగా బాధ్యులను చేయాలని చెప్పారు. క్యాంపస్ బయట మత్తుమందులు తీసుకున్నా వారి కదలికలు, ప్రవర్తనను గుర్తించి చర్యలు తీసుకునే వ్యవస్థను విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి అసహజ ప్రవర్తనను మొదట విద్యాసంస్థ భద్రతా కమిటీలే గుర్తించాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ సమాచారాన్ని అందించేందుకు ప్రతి విద్యా సంస్థ ఆవరణలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మత్తుమందులకు అలవాటు పడిన విద్యార్థిని గుర్తించడం, మాన్పించడం, మాట వినకపోతే శిక్షించడం ఇలా మూడు దశలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్స్ తీసుకుని పట్టుబడిన వారిని డీ అడిక్షన్ సెంటర్‌కు తరలిస్తున్నారని, రెండో సారి డ్రగ్స్‌తో పట్టుబడితే మాత్రం కఠినంగా శిక్షించే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. డ్రగ్స్ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించేందుకు అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈగల్ ఫోర్స్ చేపట్టిన ఆపరేషన్ల వివరాలను సీఎంకు పోలీసు ఉన్నతాధికారులు వివరించారు.

## 27న సంగెం లక్ష్మీబాయమ్మ 115వ జయంతి ఉత్సవం

**నాగోల్, జులై 24 (వన్‌నేషన్):** ఈ నెల 27వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు సంతోష్‌నగర్, సైదాబాద్‌లోని సంగెం లక్ష్మీబాయమ్మ విద్యాపీఠం దగ్గర వినయ్ నగర్ కాలనీ లో 115వ జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

**సంగెం లక్ష్మీబాయమ్మ సంక్షిప్త జీవిత వివరాలు తెలుసుకుందాం : (27.07.1911 - 03.06.1979)**

సంగెం లక్ష్మీబాయమ్మ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సామాజిక సంస్కర్త, పార్లమెంట్ సభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ నుండి లోక్ సభకు ఎన్నికైన మొట్ట మొదటి మహిళగా చరిత్ర సృష్టించారు. ఘట్కేసర్ సమీపంలోని ఒక గ్రామంలో జన్మించిన ఆమె చిన్న వయసులోనే తల్లిదండ్రులను, భర్తను కోల్పోయి అనాథగా మిగిలారు. అయినప్పటికీ మద్రాసు ఆంధ్ర మహిళా సభ, కార్వే విశ్వవిద్యాలయం, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. విద్యార్థి దశలోనే సైమన్ కమిషన్ ను వ్యతిరేకించారు. 1930-31 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. **ప్రజా జీవితంలో ఆమె చేసిన సేవలు:** 1. 1952 లో బాన్సువాడ నుండి హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు ఎన్నిక. 2. 1954-1956 వరకు రాష్ట్ర ఉప విద్యా మంత్రిగా సేవ. 3. 1957, 1962, 1967లో మెదక్ నుండి 2వ, 3వ, 4వ లోక్ సభలకు ఎన్నిక. మహిళలు, పిల్లల సంక్షేమే ఆమె జీవిత లక్ష్యం. 1952లో ఇందిరా సేవా సదన్ సొసైటీని స్థాపించి ఐ. ఎస్ సదన్ లో అనాథాశ్రమాన్ని ప్రారంభించారు. రాధిక మెటర్నిటీ హోమ్, వాసు శిశు విహార్, మాశెట్టి హనుమంతుగుప్త బాలికల ఉన్నత పాఠశాల స్థాపనలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణలో ఆచార్య వినోబా భావే గారి మొదటి పాదయాత్రకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మన ఆలోచన సాధన సమితి (మాస్ ) ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, వినయ్ కిషోర్ యాదవ్, వీరేందర్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, కొత్తకాపు రవీందర్, మాజీ కార్పొరేటర్ మధుకర్ రెడ్డి, కోట్ల శ్రీనివాస్ రావు, సంగం రాధిక, శ్రీనివాస్ యాదవ్, ఎన్. విష్ణు, మాణిక్ యాదవ్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




1. కటకం నర్సింగ్ రావు వ్యవస్థాపక అధ్యక్షుడు, 2వినయ్ కిషోర్ యాదవ్ 3. వీరేందర్ యాదవ్ 4. బాలకృష్ణ గౌడ్ 5. కొత్తకాపు రవీందర్ 6. మధుకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ 7. కోట్ల శ్రీనివాసరావు, 8. సంగం రాధిక, 9. శ్రీనివాస్ యాదవ్, 10. ఎన్. విష్ణు, 11. మాణిక్ యాదవ్, 12. బ్రహ్మయ

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - ఉద్యమ నాయకురాలు సాజిదా సికిందర్



**హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన కె.కె. కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన మహిళా ఉద్యమకారులు, ఉద్యమ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ తొలి దశ, మలిదశలో కీలక పాత్ర పోషించిన మహిళా ఉద్యమకారులు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను కమిటీ ముందుంచారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు సాజిదా సికిందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకాలంలో నమోదైన కేసులను పూర్తిగా ఎత్తివేయాలని, తెలంగాణ ఉద్యమ సమరయోధులను అధికారికంగా గుర్తించి నెలకు రూ.50,000 గౌరవ వేతనం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి సంవత్సరం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు తెలంగాణ ఉద్యమకారులను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రశంసాపత్రాలు, సన్మానాలు అందజేయాలని కోరారు. రాజకీయంగా తెలంగాణ మహిళా ఉద్యమకారులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికల్లో తగిన సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జేఏసీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు సాజిదా సికిందర్, వర్కింగ్ అధ్యక్షురాలు జానకి రెడ్డి, అర్చన, కిరణ్ చౌహాన్, తెలంగాణ ఉద్యమ జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలు బి. శోభక్క, తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలు భోగి పద్మ, మహిళా న్యాయవాది కృష్ణలత, ఉద్యోగ జేఏసీ నాయకుడు మణిదాస్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట్ ఆర్కేపురంలోని వాసవి కేటరర్స్ అండ్ టిఫిన్స్ లో అన్ని రకాలైన టిఫిన్లు, క్యాటరింగ్ లభ్యం




**కొత్తపేట్, జులై 24 (వన్‌నేషన్):** కొత్తపేట్ ఆర్కేపురంలోని శ్రీ ప్రత్యంగిర దేవాలయం పక్కన ప్రొప్రైటర్ వేణుగోపాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వాసవి కేటరర్స్ అండ్ టిఫిన్స్ లో అన్ని రకాలైన టిఫిన్లు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ తాము ఇక్కడ ఉదయం సాయంత్రం అన్ని రకాలైన టిఫిన్లు సుచి శుభ్రత తో రీజనబుల్ రేట్లలో లభిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన కస్టమర్లు తమ టేస్ట్ చూసి మళ్లీ మళ్లీ వస్తున్నారని అలాంటి టెస్ట్ మేము అందిస్తున్నామని అన్నారు. అట్లాగే మేము టిఫిన్లు, ఫుడ్, స్వీట్లు కేటరింగ్ ఆర్డర్లపై తీసు కుంటున్నామని తెలిపారు. మా దగ్గర 100% వెజ్ మాత్రమే ఉంటుందని అన్నారు. తమ క్యాటరింగ్ ఫుడ్ ఐటమ్స్ కి ఎంతో విశేష ప్రజా ఆదరణ ఉందని పేర్కొన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9502162926 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# భవ్య టాలెంట్ స్కూల్‌లో ఉచిత నేత్ర , దంత వైద్య శిబిరానికి విశేష స్పందన...!

**శేరిలింగంపల్లి, జులై 24 (వన్‌నేషన్):** మియాపూర్‌లోని అల్విన్ కాలనీలో ఉన్న భవ్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో, ఎలైట్ ఐ హాస్పిటల్ , విజయ మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్స్, మదీనగూడ సంయుక్త సహకారంతో శుక్రవారం శు క్రవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉచిత నేత్ర మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి ప్రజల నుంచి






విశేష స్పందన లభించింది. సుమారు 200 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత నేత్ర, దంత పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్. ఎస్. రావు, ప్రధానోపాధ్యాయురాలు పుష్ప సరిత, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎన్. ఎస్. రావు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు భవ్య టాలెంట్ స్కూల్ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# కోటేగంటి అమీర్ భాష 22 సంవత్సరాలు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ శుభాకాంక్షలు



**తాడపత్రి, జులై 24 (వన్‌నేషన్):** అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణంలో నివాసం ఉంటున్న కోటి గంటి నబి రసూల్ తనయుడు కోటిగంటి అమీర్ భాష 22 సంవత్సరాలు పుట్టినరోజు. ఈరోజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేకు తినిపిస్తున్న తమ్ముడు కోటేగంటి జావిద్ భాష అల్లా రసూల్ ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖశాంతులతో మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ..... నూర్ భాషాముస్లిం(దూదేకుల) సేవాసంఘం గౌరవఅధ్యక్షులు, సమచార హక్కు జిల్లాపూర్వ ఉపాధ్యక్షులు కోటే గంటి నబి రసూల్.

# రామన్నపేటలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట జులై 24, (వన్ నేషన్):** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ఐటీ శాఖ మంత్రి, శ్రీ కల్వకుంట్ల తారక రామారావు,జన్మదిన సందర్భంగా





మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి 50 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది భగవంతుని దయతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, ఇంద్రపాలనగరం, సిరిపురం సర్పంచులు గర్దాస్ విక్రమ్, అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,రేఖ యాదయ్య, బందెల యాదయ్య, ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం,బాలగోని నరసింహ,బొడ్డు అల్లయ్య, లవణం రాము, రవ్వ నరసింహ,ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్,మామిళ్ళ కుమార్,బుర్ర శ్రీశైలం, నల్ల సైదులు,గాదె శంకర్, కట్ట భాను శ్రీ ,రాస వెంకటేశ్వర్లు, మోటి రవీందర్, గర్దాస్ కరుణాకర్, ఎండి అజాజ్ ఖాన్, లవణం ఉపేందర్, నక్క శంకరయ్య, లింగారావు, బొడ్డుపల్లి రాజు, చిప్పలపల్లి రవి, నోముల లింగస్వామి, బాసాని రాజు, బీరం రాజిరెడ్డి, మేడబోయిన మహేష్, గట్టు రాములు, సంగిశెట్టి శివ, రేమిడాల వెంకన్న, వంగాల సాయి, సంఘీ ఐలయ్య, కొమ్మనగోని రమేష్, మోటె నరేష్, గంగాదేవి జంగయ్య, నోముల పెద్ద శంకర్, ఏషబోయిన బిక్షం, కోసనీ అంజయ్య,గట్టు సోములు, రాము,అంజయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 24 (వన్‌నేషన్):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. కూకట్ పల్లిలోని ఏ ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం రోజు కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ నిర్వహించారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా జర్నలిస్టులను మోసం చేసింది అన్నారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యం తోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. జర్నలిస్టులను విడదీయడం వల్ల వారి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగే విధంగా ఇతర సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వంతోపాటు వారితో కుమ్మక్కైన జర్నలిస్టు సంఘాల ఎత్తులను చిత్తు చేసే విధంగా భవిష్యత్తులో వ్యూహాత్మక పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యత లోపించడం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఇప్పటికే చాలా వరకు నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం కూకట్ పల్లి నియోజకవర్గ కమిటీని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య :

అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులు గా బొమ్మ గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన వైనం

**- పేపర్ లీక్ అంటే ఇది కేవలం ఒక పరీక్ష కాదు ఇది ఒక తరం కలను నాశనం చేయడమే - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాడర్గుల్ లో "స్కూల్ బంద్ విజయవంతం చేసిన మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్**



**మహేశ్వరం, జులై 24,(వన్ నేషన్):** నీట్ పేపర్ లీక్ తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ అన్నారు.ప్రతి సంవత్సరం పేపర్ లీక్ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం పరీక్షను సరిగ్గా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైంది.

అమాయక విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోంది. ఇప్పటివరకు దోషులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని రెండు సంవత్సరాలు కోచింగ్, లక్షల రూపాయల ఖర్చు, అమ్మాన్న ఆశలు ఈ మానసిక ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు



చేసుకున్నారు.

ఇందుకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి, మళ్ళీ నిర్వహించాలి, సిబిఐ సైట్ తో నిష్పక్షపాతంగా విచారణ జరపాలి పేపర్ లీక్ చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి విద్యార్థులకు ఉచితంగా రీ-ఎగ్జామ్ అవకాశం కల్పించాలి విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లిఈరోజు నాదర్గుల్ లో స్కూల్ బంద్ నిర్వహించి విజయవంతం చేశారు.

అందరు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ముందుండి నడిపిస్తున్నారు.వారితో పాటు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జగన్, బడుంగ్పేట్ డివిజన్ అధ్యక్షులు అశోక్ , మహేశ్వరం సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, లింగారెడ్డి, శివ, కుమార్, అరవింద్, రజినీకాంత్, నర్సింగ్, మాణిక్యంత , నాగరాజు, శ్రీకాంత్, దీక్షిత్ యూత్ కాంగ్రెస్, టీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు నిమ్స్‌లో మాస్టర్ హెల్త్ చెకప్ ప్రారంభం

**హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్):** నిమ్స్ లో ప్రెస్ క్లబ్ సభ్యులకు మాస్టర్ హెల్త్ చెకప్ ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు నిమ్స్ లో ప్రెస్ క్లబ్ సభ్యులకు మాస్టర్ చెకప్ ప్రత్యేక శిబిరాన్ని నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ పరిరక్షణలో డీన్ సీనియర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, సీనియర్ ప్రొఫెసర్ పరంజ్యోతి, అసిస్టెంట్ రిజిస్టర్ డాక్టర్ చరణ్ రాజు లు లాంఛనంగా ప్రారంభించారు. జర్నలిస్టులో వారి కుటుంబ సభ్యులకు ఈ మాస్టర్ హెల్త్ చెకప్ శిబిరం ఎంతగానో ఉపకరిస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల ఈ సందర్భంగా అన్నారు.



తీవ్రమైన పని ఒత్తిడి వల్ల జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటి వారికి ఈ నిమ్స్ శిబిరం ఒక సువర్ణ అవకాశమని ప్రెస్ క్లబ్ కార్యవర్గం అభిప్రాయపడింది. ఈ వైద్య శిబిర ప్రారంభోత్స వ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ .రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, వనం నాగరాజు, అశోక్ దయ్యాల, రచన ముడుంబై, నిమ్స్ పి .ఆర్. ఓ .సత్యం గౌడ్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు ఉన్న సభ్యులందరికీ ఈ మాస్టర్ హెల్త్ చెకప్ చేయడం జరుగుతుందని నిమ్స్ వైద్యాధికారులు వెల్లడించారు. ప్రెస్ క్లబ్ నమోదు చేసుకున్న సభ్యులకు మాత్రమే ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ కార్యవర్గం వెల్లడించింది.

# భారత రక్షణ రంగానికి అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు

### - ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ -- ఏరో సొల్యూషన్స్ యూఏవీ సంస్థల సంయుక్త వెంచర్




**ఫార్న్‌బరో (/యునైటెడ్ కింగ్‌డమ్), జూలై 24:** భారత రక్షణ, అంతర్గత భద్రత రంగాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ మరియు లిఏరో సొల్యూషన్స్ యూఏవీ లిమిటెడ్ సంస్థలు సంయుక్త వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా భారత మార్కెట్‌కు అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు, శత్రు డ్రోన్‌లను గుర్తించి అడ్డుకునే కౌంటర్–డ్రోన్ సాంకేతికతలను అందించనున్నారు.

భారతదేశంలో రక్షణ, సరిహద్దు భద్రత, అంతర్గత భద్రత అవసరాలు రోజురోజుకూ విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ సంయుక్త వెంచర్ కీలక పాత్ర పోషించనుంది. ఇన్‌ఫోర్టెకార్ప్ సంస్థకు ఉన్న రక్షణ రంగ వ్యాపార అభివృద్ధి, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, మార్కెట్ అనుభవానికి, ఏరో సొల్యూషన్స్ యూఏవీ సంస్థకు ఉన్న అత్యాధునిక డ్రోన్ సాంకేతికత తోడవడంతో భారత రక్షణ రంగానికి ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానుంది.

### 'వెనమ్ ఇంటర్‌సెప్టర్' డ్రోన్ ప్రత్యేక ఆకర్షణ

ఈ సంయుక్త వెంచర్ ద్వారా భారతదేశానికి లి'వెనమ్ ఇంటర్‌సెప్టర్ యూఏవీ'లి అనే ప్రత్యేక కౌంటర్–డ్రోన్ వ్యవస్థను పరిచయం చేయనున్నారు. శత్రు లేదా అనుమతి లేని డ్రోన్‌లను అత్యంత వేగంగా గుర్తించి, వాటిని వెంబడించి, నిర్వీర్యం చేయడానికి ఈ వ్యవస్థను ప్రత్యేకంగా రూపొందించారు. సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కీలక జాతీయ మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలు వంటి అత్యంత భద్రత అవసరమైన ప్రాంతాల రక్షణలో ఇది కీలక పాత్ర పోషించనుంది.

### వివిధ అవసరాలకు డ్రోన్ పరిష్కారాలు

వెనమ్ ఇంటర్‌సెప్టర్‌తో పాటు నిఘా, సమాచార సేకరణ, సరిహద్దు మరియు తీర ప్రాంత భద్రత, సముద్ర పర్యవేక్షణ, వ్యూహాత్మక రక్షణ కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల తనిఖీలు, విపత్తు నిర్వహణ, సహాయక చర్యలు, పర్యావరణ పర్యవేక్షణ వంటి అనేక రంగాలకు అనువైన ఆధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలను కూడా ఈ సంయుక్త వెంచర్ అందించనుంది.

### ఆత్మనిర్భర్ భారత్‌కు బలం

ఈ భాగస్వామ్యం ద్వారా భారతదేశంలోనే సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, స్థానిక పరిశ్రమలతో భాగస్వామ్యాలు, తయారీ, వ్యవస్థల సమీకరణ, శిక్షణ, నిర్వహణ, మరమ్మతులు, విడిభాగాల సరఫరా వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమానికి బలం చేకూరడంతో పాటు భారత రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలు మరింత పెరుగుతాయని సంస్థలు వెల్లడించాయి.

ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు రాజు కీర్చిపల్లి, నీల చరణ్ మాట్లాడుతూ, భారతదేశానికి అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థలు, కౌంటర్–డ్రోన్ సాంకేతికతలను అందించేందుకు ఏరో సొల్యూషన్స్ యూఏవీతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక పరిశ్రమలతో కలిసి పనిచేస్తూ సాంకేతిక ఆవిష్కరణలు, స్వదేశీ సామర్థ్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏరో సొల్యూషన్స్ యూఏవీ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి స్టీవర్ట్ క్లిఫోర్డ్ మాట్లాడుతూ, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత కీలకమైన రక్షణ మార్కెట్లలో భారత్ ఒకటని పేర్కొన్నారు. ఈ సంయుక్త వెంచర్ ద్వారా వెనమ్ ఇంటర్‌సెప్టర్‌తో పాటు తమ సంస్థ అభివృద్ధి చేసిన ఆధునిక మానవరహిత వ్యవస్థలను భారతదేశానికి అందించనున్నామని, దేశ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దీర్ఘకాలిక పారిశ్రామిక, సాంకేతిక భాగస్వామ్యాలను నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# గ్రామ సర్పంచికి డా. పెరుక రాజు ఘన సన్మానం

**హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్):** తన స్వగ్రామాన్ని సందర్శించిన ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, భారత ఆర్మీ జూనియర్ అధికారి డా. పెరుక రాజు గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైన శ్రీ మరాఠి మల్లిక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తన 13వ భారతీయ భాషల అనువాద కథల సంపుటిని బహుకరించారు. అనూహ్యంగా వచ్చి సన్మానించినందుకు సర్పంచ్ శ్రీ మరాఠి మల్లిక్ డా. పెరుక రాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. పెరుక రాజు మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో పార్టీలు వేరైనా, ప్రజాసేవలో మాత్రం అందరూ ఒక్కటే. గ్రామ అభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, మానవత్వ సత్యాన్ని అందరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంట లచ్చయ్య, పెరుక శ్రీను, మెరుపుల శంకర్, ఇరుకుల్ల సురేష్, డి. మోహన్, సురువు జలీ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీఐ మోలుగురి రవి ని కలిసిన మాజీ,ఎంపీపీ

**యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 24, (వన్ నేషన్):** రామన్నపేట మండలానికి నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మోలుగురి రవి ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించిన రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగొని వెంకటేష్ ,మాజీ ఉపసర్పంచ్ గర్దాస్ సురేష్,సీనియర్ నాయకులు నజీర్, తదితరులు పాల్గొనారు.



# సర్ ప్రక్రియను పర్యవేక్షించిన చిగిరింత నరసింహారెడ్డి

**బాలాపూర్, జులై 24,(వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో జరుగుతున్న సర్ ప్రక్రియను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి. డివిజన్ పరిశీలకులుగా విచ్చేసిన సురేష్ రెడ్డితో పాటు డివిజన్ లో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, గొరిగే శ్రీశైలం, ఇక్కే శ్రీను, బద్దం రాము గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే కొండల్, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు మోడీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్):** రాహుల్ గాంధీ డిమాండ్లు నెరవేరే కు సంగారెడ్డి లో నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. బీజేపీ అధికారం లో ఉన్న డిల్లీ రాష్ట్రం లో , కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం సాక్షిగా జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల తలలు పగలగొట్టారు. విద్యార్థుల పై జరిగిన పాశవిక దాడులకు నిరసనగా కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే , ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ లు పిఎం ఇంటి ముందు ధర్నా చేశారు. రాహుల్ గాంధీ డిమాండ్ ఒక్కటే... మోడీ దేశం లోని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. రాహుల్ గాంధీ పోరాటానికి సంఘీభావంగా ఈరోజు సంగారెడ్డి గంజి మైదాన్ లోని గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో సంఘీభావం ప్రకటించాం. వరుస నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం సంగారెడ్డి పాత బస్టాండ్ వద్ద గల రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాగడాల ప్రదర్శన ఉంటుంది.



# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## - మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ డిమాండ్



హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్): లీకేజీలను నిరసిస్తూ విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ ర్యాలీ. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచీ ఇందిరా పార్క్ వరకు ప్రదర్శన. ధర్నా చౌక్ వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులు. అంజన్ సహ కాంగ్రెస్ నేతల అరెస్టులు. నీట్ పరీక్షల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎంపీ, టీపీసీసీ కార్యనిర్వహక అధ్యక్షుడు మందడి అంజన్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. డిల్లీలో విద్యార్థులు చేస్తున్న దీక్షలకు మద్దతుగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి లిబర్టీ చౌరస్తా మీదుగా ఇందిరా పార్క్ వరకు బారీ ర్యాలీ సాగింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి అంజన్ కుమార్ యాదవ్ ఈ నిరసనలో పాల్గొన్నారు. అయితే ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద వీరిని అడ్డుకున్న పోలీసులు ధర్నా చౌక్ వైపు వెళ్లడానికి అనుమతించలేదు. దీంతో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, అరవింద్ యాదవ్ లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ధర్నా చౌక్ వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులు అంజన్ సహ పార్టీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి వాహనాల్లో తరలించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పాలకులు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పరీక్ష పేపర్లు అంగడి సరుకుగా మారాయని, యువత జీవితాలతో చెలగాటం ఆడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని, ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




# గుర్రంగూడ శ్రీనివాసపురం కాలనీ పబ్లిక్ వాటర్ ట్యాంక్ స్థలం ప్రైవేట్ వ్యక్తుల కబ్జా అడ్డుకున బీజేపీ మహిళా సెక్రటరీ మంజులరాణి

## సిమెంట్ పని చేయకుండా సిమెంట్ కుప్ప మీద కూర్చుని పని ఆపడం జరిగింది

గుర్రంగూడ, జులై 24 (వన్‌నేషన్): గుర్రంగూడ శ్రీనివాసపురం కాలనీలో పబ్లిక్ వాటర్ ట్యాంక్ స్థలం కబ్జాకు, ప్రైవేట్ వ్యక్తులు, 20 ఏళ్ల నుండి కాలనీ ప్రజలకు సొసైటీ నీటిని సరఫరా చేస్తున్న ఈ వాటర్ ట్యాంక్ ఈమధ్యకాలంలో శిధిల అవస్థలో ఉండి మున్సిపాలిటీ వాళ్ళు ఈ ట్యాంక్ ను తొలగించడం జరిగింది , ఈ స్థలంలో డ్వాక్రా మహిళలు డ్వాక్రా బిల్డింగ్ కోసం అర్జీ పెట్టుకోవడం జరిగింది. ట్యాంక్ నిర్వహణ మున్సిపాలిటీ పరిధిలో జరిగింది, కబ్జాకు గురి కాకుండా కమిషనర్ ఆఫీస్ లో లెటర్ రాసి ఇచ్చాము, బడంగ్పేట్ మున్సిపల్ సిబ్బంది కబ్జా చేయకుండా బోర్డు పెట్టారు, ఈ రోజు కమిషనర్ పెట్టిన బోర్డు దౌర్జన్యంగా తీసి వేసి ఫెన్సింగ్ వేశారు , కాలనీ ప్రాపర్టీ కాపాడే దిశగా బీజేపీ మహిళా సెక్రటరీ మంజులరాణి.



## రియల్ ఎస్టేట్ రంగంలో విశిష్ట సేవలకు

# డా. అర్జున్ కొమ్మలపాటి, సంధ్యారాణికి అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డ్

హైదరాబాద్/వన్ నేషన్: రియల్ ఎస్టేట్ రంగంలో 20 ఏళ్ల నుండి విశిష్ట సేవలందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్న ఆర్ణా ఇన్‌ఫ్రా డెవలపర్స్, ఓపెన్ ప్లాట్స్ అండ్ విల్లాస్ డాట్ కామ్ సంస్థల వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి డా. అర్జున్ కొమ్మలపాటి ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు రవీంద్ర భారతి లో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తనను గుర్తించి ఈ అవార్డు అందించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సాహంతో ఇంకా మరిన్ని సేవలను అందించాలనే తపన పెరిగిందని అన్నారు.




# ఘనంగా ఏసీవీఎస్ ఇండియా 2026 ప్రారంభం

**- గుండె సంరక్షణలో అత్యాధునిక విధానాలపై చర్చ - 26 వరకు అంతర్జాతీయ కార్డియాలజీ సదస్సు**




హైదరాబాద్, జులై 24 (వన్‌నేషన్): గుండె సంరక్షణలో తాజా పురోగతులపై చర్చించడానికి ప్రపంచంలోని ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు ఫ్యాక్ట్స్ ఫౌండేషన్, ఏసీవీఎస్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన 'ఏసీవీఎస్ ఇండియా 2026' 17వ ఎడిషన్ హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో ప్రారంభమైంది. ఈ సదస్సు ఈనెల 26వ తేదీ వరకు జరగనుంది. 'కాంప్లికేషన్స్ ప్రివెన్షన్ ‌ మేనేజ్‌మెంట్' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ సదస్సుకు పదిహేను వందల మంది హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ డైరెక్టర్, అపోలో హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ ‌ డైరెక్టర్, కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఏసీవీఎస్ ఇండియా 17వ ఎడిషన్‌కు చేరుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంటర్వెన్షనల్ కార్డియాల జిస్టులు ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవడానికి ఒక వేదికగా ప్రారంభమైన ఈ ప్రయాణం ఈ రోజు కార్డియోవాస్క్యులర్ ఇంటర్వెన్షన్‌లో భారతదేశంలోనే అత్యంత గౌరవప్రదమైన అకడమిక్ కాన్ఫరెన్స్‌లలో ఒకటిగా రూపాంతరం చెందిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్వైయూ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ (న్యూయార్క్) సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశీల్ కొడాలి, ఎన్వైయూ లాంగోన్ హాస్పిటల్ (యూఎస్ఏ) చీఫ్, డివిజన్ ఆఫ్ కార్డియాలజీ డాక్టర్ రమేష్ దగ్గుబాటి, యూనివర్సిటీ హాస్పిటల్ బాన్ (జర్మనీ) సెంటర్ ఆఫ్ ఇన్నోవేటివ్ ఇంటర్వెన్షన్స్ ఇన్ కార్డియాలజీ (సీఐఐసీ) హెడ్ ప్రొఫెసర్ ఎబర్హార్డ్ గ్రూబ్, యూనివర్సిటీ హార్ట్ సెంటర్ ఫ్రీబర్గ్/బాడ్ క్రోజింగెన్ (జర్మనీ) డాక్టర్ మిరోస్లావ్ ఫెరెన్క్ పాల్గొన్నారు.

ఈ మూడు రోజుల కాన్ఫరెన్స్ కోరనరీ, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్లలో వచ్చే సమస్యలను నివారించే, నిర్వహించే సాంకేతికతలపై దృష్టి సారిస్తుంది. కోరనరీ ఇంటర్వెన్షన్లు, స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్, కాంప్లెక్స్ పీసీఐ, కార్డియోవాస్క్యులర్ ఇమేజింగ్, సమస్యల నిర్వహణ, అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతలలో తాజా పురోగతులను ప్రదర్శిస్తుంది. ఇంటరాక్టివ్ లెర్నింగ్, నిపుణుల ఉపన్యాసాలు, లైవ్ కేస్ ప్రదర్శనలు, ఆధారాల ఆధారిత చర్చలను ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనే వారు నేర్చుకున్న విషయాలను తమ రోజువారీ వైద్య చికిత్సలలో సులభంగా ఉపయోగించ్ వచ్చు. ఏసీవీఎస్ ఇండియా 2026 ప్రధాన ఆకర్షణలలో 'ఇండియా టాలెంట్ సెషన్స్' ఒకటి. ఇవి యువ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు సవాలుతో కూడుకున్న క్లినికల్ కేసులు, నూతన చికిత్సా విధానాలను ప్రదర్శించడానికి ఒక ప్రతిష్టాత్మక జాతీయ వేదికను అందిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థల నుంచి వచ్చిన అపారమైన స్పందన కారణంగా అత్యధిక సంఖ్యలో నాణ్యమైన కేసులు నమోదు అయ్యాయి. ఈ కాన్ఫరెన్స్ శాస్త్రీయ పరిశోధనలను రోజువారీ వైద్య చికిత్సలలోకి తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన నిపుణులు తమ అనుభవంతో సాధించిన ఎవిడెన్స్-బేస్డ్ సూచనలు, వ్యూహాలు, ఆచరణాత్మక ఆలోచనలను పంచుకుంటారు. ఇవి ఇక్కడ హాజరైన వైద్యులకు సరైన క్లినికల్ నిర్ణయాలు తీసుకోవడంలో చికిత్స సమయంలో వచ్చే సమస్యలను నివారించడంలో, రోగులకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించడంలో ఎంతగానో తోడ్పడతాయి. లైవ్ కేస్ ప్రదర్శనలు ఏసీవీఎస్ ఇండియా ప్రధాన గుర్తింపుగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఎడిషన్లో అత్యంత సమగ్రమైన కార్యక్రమాలు పొందుపరచబడ్డాయి. 2, 3వ రోజుల్లో ప్రతినిధులు కోరనరీ, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్లకు సంబంధించిన విస్తృత శ్రేణిలో 23 లైవ్ కేసులను వీక్షించనున్నారు. వీటి ద్వారా ఆధునిక సాంకేతికతలు, ముందంజలో ఉన్న పరికరాలు, సంక్లిష్టమైన గుండె సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను ప్రదర్శించనున్నారు.

ఈ సంవత్సరపు కాన్ఫరెన్స్‌లో మరొక చారిత్రాత్మక విషయం ఏమిటంటే, అమెరికా నుంచి ప్రత్యక్షంగా ప్రసారం చేయబడే మొట్టమొదటి లైవ్ ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ రిగర్జిటేషన్ ఇంటర్వెన్షన్. గ్లోబల్ నిపుణులు రియల్ టైమ్‌లో నిర్వహించే ఈ అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్‌ను వీక్షించే అరుదైన అవకాశాన్ని ఇది భారతీయ ప్రతినిధులకు అందిస్తుంది. ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే ప్రతినిధులకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన పలువురు నిపుణులతో పరస్పరం సంభాషించే అవకాశం లభిస్తుంది. వారిలో డాక్టర్ అజయ్ కిర్తానే, డాక్టర్ సుశీల్ కొడాలి, డాక్టర్ రమేష్ దగ్గుబాటి, డాక్టర్ సమీర్ కపాడియా, డాక్టర్ సైబాల్ కర్, డాక్టర్ సంజోగ్ కల్రా, డాక్టర్ సౌరభ్ గుప్తా, డాక్టర్ ధరమ్ ఖుంభానీ, ప్రొఫెసర్ ఎబర్హార్డ్ గ్రూబ్, డాక్టర్ మిరోస్లావ్ ఫెరెన్క్, డాక్టర్ అరవింద నెజుండప్ప, డాక్టర్ ఆశిష్ పెర్షాద్, డాక్టర్ శ్రీనివాస్ పొట్లూరి, డాక్టర్ విజయ్ చిలకమర్రి, డాక్టర్ మైఖేల్ బెంజ్, డాక్టర్ శ్రీపాల్ (బెంగుళూరు) తో సహా పలువురు ప్రముఖ భారతీయ నిపుణులు ఉన్నారు. గ్లోబల్ నిపుణుల సలహాలు, అత్యాధునిక సైన్స్, లైవ్ కేస్ ప్రదర్శనలు, చికిత్సలో ఆవిష్కరణలు, ఇంటరాక్టివ్ చర్చలు, హైదరాబాద్‌కే ప్రత్యేకమైన ఆతిథ్యంతో కూడిన ఏసీవీఎస్ ఇండియా 2026 ప్రతి ఒక్కరికీ ఒక అద్భుతమైన అకడమిక్ అనుభవాన్ని అందిస్తుంది. విద్య, ఆవిష్కరణ, భాగస్వామ్యం, భద్రత, కచ్చితత్వం, మెరుగైన ఆరోగ్య ఫలితాల ద్వారా గుండె సంరక్షణలో అత్యుత్తమ ప్రమాణాలను ప్రోత్సహించాలనే తన లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తోంది.

### ఏసీవీఎస్ ఇండియా గురించి

ఏసీవీఎస్ ఇండియా పరిశోధన, ఆవిష్కరణలు, విద్య, శిక్షణ ద్వారా గుండె సంరక్షణ (కార్డియోవాస్క్యులర్ కేర్)ను మెరుగుపరచడానికి 2009లో డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్, డాక్టర్ సుశీల్ కొడాలి లచే స్థాపించబడిన ఒక లాభాపేక్ష లేని సంస్థ. 'కార్డియోవాస్క్యులర్ రీసెర్చ్ ఫౌండేషన్' భాగస్వామ్యంతో ఏసీవీఎస్ ఇండియా.. 'యూరో పీసీఆర్', 'టీసీటీ లైవ్', 'టీసీటీ ఇండియా నెక్స్ట్' వంటి ప్రపంచ ప్రసిద్ధ విద్యా వేదికలను భారతదేశానికి పరిచయం చేసింది. ఇది క్లినికల్ రీసెర్చ్, జ్ఞాన మార్పిడి, వైద్యుల శిక్షణ, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో అత్యుత్తమ ప్రమాణాలను ప్రోత్సహిస్తోంది.

### ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ గురించి

ఫ్యాక్ట్స్ (ఫ్రాటర్నిటీ ఆఫ్ అడ్వాన్స్ కార్డియోవాస్క్యులర్ టెక్నిక్స్ అండ్ సొల్యూషన్స్) అనేది పరిశోధన, ఆవిష్కరణలు, విద్య, శిక్షణ ద్వారా గుండె సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి 2009లో డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్, డాక్టర్ సుశీల్ కొడాలి లచే స్థాపించబడిన లాభాపేక్ష లేని సంస్థ. గుండె రోగులకు మరింత సురక్షితమైన, సమర్థవంతమైన చికిత్సలను అభివృద్ధి చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లను ఒకచోట చేర్చి అంతర్జాతీయ సహకారాన్ని ఫ్యాక్ట్స్ ప్రోత్సహిస్తుంది. అమెరికాలోని 'కార్డియోవాస్క్యులర్ రీసెర్చ్ ఫౌండేషన్' భాగస్వామ్యంతో ఫ్యాక్ట్స్.. 'యూరో పీసీఆర్', 'టీసీటీ లైవ్', 'ఏసీవీఎస్ ఇండియా' 'టీసీటీ ఇండియా నెక్స్ట్' వంటి ప్రముఖ అంతర్జాతీయ విద్యా వేదికలను భారత్‌కు తీసుకువచ్చింది. కార్డియాలజిస్టులు, ఫెలోస్, కార్డియోవాస్క్యులర్ ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం క్లినికల్ రీసెర్చ్, నూతన ఆవిష్కరణలు, అధునాతన శిక్షణను పెంపొందిస్తుంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**